# భలేవారు మావారు

కథ



\- జెన్నీ

విసవిసా వెళ్ళిపోయింది సీతారామయ్య భార్య సరస్వతమ్మ.

రోజూ పది గంటలకి ఆ ఇంట్లో అదే తంతు సీతారామయ్య రిటైర్ అయినప్పట్నించి... ఇల్లు ఆఫీసుగా మార్చకపోతే ఆఫీసుకి పోయి తన పాత సీట్లో కూర్చొని కొత్త గుమస్తాలతో సరికొత్త తిట్లు తింటూ వుంటాడు. అయినా పల్లెత్తుమాట ఎవర్నీ అనడు. తనలో తానే మదన పడిపోతాడు. పైగా వాళ్ళు ఎందుకు అలా ప్రవర్తిస్తున్నారు దానికి విరుగుడు ఏమిటి? నేను ఏం చేస్తే వాళ్ళు వూరుకుంటారు అని తెగ ఆలోచిస్తూ వుంటాడు సీతారామయ్య. తను రిటైరయిపోయాను అన్న సంగతి మర్చిపోయి తన మనస్సులో ఏముందో ఎవ్వరికి తెలియనివ్వకూడదు అనుకుంటాడు... ఒకసారి ఆయనకు అల్సర్ వస్తే డాక్టర్ యస్డోస్కోప్ చేసి " చూసారా మీ పొట్టలో కంది బద్దంత అల్సర్ వుంది'' అంటూ టి.వి. మానిటర్‌లో చూపించాడు.

"డాక్టరు ఇది మా ఆవిడకి చూపించ కండి"

"ఏం తట్టుకోలేదా?"

"అందుక్కాదు డాక్టర్ నాకడుపులో ఏముందో దానికి తెల్సిపోతుంది" అన్నాడు సీతారామయ్య..... పాపం అదీ ఆయన మనస్తత్వం.

ఆయన వ్యవహారం చూసి చూసి ఇంక చూడలేక ఓ రోజు ముసలత్తగారితో మొరపెట్టుకుంది సరస్వతమ్మ.

"కుర్రవెధవ అంతా వాళ్ళ నాన్న పోలికే. ఎప్పుడూ ఏదీ నోరు విప్పి చెప్పడు. అస్తమానం ఏదో ఆలోచిస్తూనే వుంటాడు. వీడింకా చాలా నయమమ్మ ఓసారి మా పిన్ని బొంబాయి నుంచి తెచ్చిన తెల్ల నైటీ వేసుకొని రాత్రి బెడ్‌రూమ్‌లోకి వెళ్ళాను... ఎవరో పరాయి ఆడవాళ్ళు వచ్చారనుకొని తల వంచుకొని బయటకు వెళ్ళిపోయారు మీ మావగారు. ఆయనకి బాగా గుర్తున్న నా గుర్తులు చెప్పి నేను మీ

ట్రాఫిక్‌జామ్‌లో ఇరుక్కోకుండా ఉత్సాహంగానే ఉదయించాడు సూర్యుడు. ఉదయం 10గం॥లు అయినా కార్యాలయాల్లో కార్యకలాపాలు ఇంకా మొదలవ్వలేదు. కాని సొంత కలాపాలు ఎప్పుడో ఆరంభ మయ్యాయి.

"అయ్యగారు కాస్త కాళ్ళెత్తండి. టేబిల్‌కింద తుడవాలి" అంటూ విసుగ్గా తుడుచుకుంటూ పోయింది సరస్వతమ్మ.

"సార్ ! టీ తీసుకోండి" టీ కప్పు ఠపీమని పెట్టింది టేబిల్‌మీద.

"ఆ ఫైల్ సంగతి ఏం చేసారు సార్" అంటూ చేతులు కట్టుకొని నుంచుంది యాక్షన్ రాని జూనియర్ ఆర్టిస్టులా.

"అయిపోవచ్చింది' అంటూ హడావిడిగా ఏదో రాస్తున్నాడు సీతారామయ్య. చీపురుకట్ట విసిరికొడుతూ "రోజూ ప్రొద్దున్నే ఈ బహుపాత్రాభినయం నావల్ల కాదు" అంటూ కొంగు బొడ్లో దోపుకుంటూ

భార్యను మొర్రో అని మొత్తుకోవల్సిన ఖర్మ పట్టేది. వీడ్ని నువ్వే అర్థం చేసుకోకపోతే ఎలా" అని సముదాయించేది.

వాతావరణం, వాస్తూ మారితే మార్పు వస్తుందేమోనని ఊరి బయట "మనప్రియా" టవున్‌షిప్‌లో ఓ ఫ్లాట్ కొనుక్కుని అక్కడికి మారారు సీతారామయ్య అండ్ ఫామిలీ.

అక్కడకు వెళ్ళాక కొత్త ప్రాబ్లమ్ మొదలయింది.మరి ఎలా వచ్చాయో తెలియదు విపరీతమైన బొద్దింకలు.

'కాస్త సాయం చెయ్యండి' అని భార్య మొత్తుకుంటే రాత్రంతా బొద్దింకలు చావడానికి స్ప్రే కొట్టి ప్రొద్దుటే ఎన్ని చచ్చాయో లెక్కపెట్టి బాధగా బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి తలుపేసుకొని లంచ్ టైమ్ వరకు బయటకు రాలేదు సీతారామయ్య. ఎవరితోను మాట్లాడడు. బొద్దింకలకి మళ్ళీ కాస్త మందు కొట్టండి అంటె నన్ను మర్డర్ చెయ్యమంటావా అన్నట్టు చూస్తాడు. రెండు రోజులుగా ఇదే తంతు. తలుపులేసుకొని ఏం చేస్తున్నాడో ఈయన అని సరస్వతమ్మకి అనుమానం వచ్చింది. సీతారామయ్య గుడికెళ్ళినప్పుడు సి.బి.ఐ. వాళ్ళల్లా గదిలోకి వెళ్ళి వెతికింది.

ఆశ్చర్యం, షాక్, భయం, బెంగ అన్నీ ఆవిడ మొహంలో కనబడ్డాయి.

రెండురోజులుగా ఆయన చేస్తున్న పని ఇదా అని...! ఆవిడ అక్కడ ఏం చూసిందంటే......

గరుడ పురాణం పుస్తకంలో ఒక చోట చిన్న కాగితం ఆనమాలుగా పెట్టి వుంది – అక్కడ 'అపకారం చెయ్యని జీవరాసులని చంపిన వాళ్ళకి ఏం శిక్షో ఎర్ర యింకుతో అండర్‌లైను చేసుంది.

తన గాడ్‌మదర్ అత్తగారితో ఈగోల చెప్పింది. ఆవిడ ధన్వంతరి వేలు విడిచిన మేనత్తలా ఆరోగానికి మందు చెప్పింది.

మరునాడు సీతారామయ్య గదిలోకి భగవద్గీత తీసికెళ్ళి రెండవ అధ్యాయంలో 19వ శ్లోకార్థం

'జీవుని చంపువాడని తలచువాడు మరియు చంపబడువాడని భావించువాడు ఇరువురును జ్ఞానరహితులు. ఏలనన ఆత్మ చంపదు. మరియు చంపబడదు." గ్రీన్ యింక్‌తో అండర్‌లైను చేసి ఏమి ఎరగనట్టు పుస్తకం తెరచి పెట్టింది.

మరునాడు సీతారామయ్య గదిలోంచి ఘంటసాల భగవద్గీత టేప్‌రికార్డర్‌లోంచి వినిపించడం మొదలెట్టింది. ఊపిరి పీల్చుకున్న సరస్వతమ్మ ఘంటసాల క్యాసెట్‌కు కొబ్బరికాయ కొట్టింది మనస్సులోనే.

అంతటితో కథ కంచికి వెడితే సరస్వతమ్మ నాకు సన్మానం చేసి వుండేది. పాపం ఆయనతో ఆవిడకు దినదినగండం వెయ్యేళ్ళ ఆయుష్షే.

ఓ దుర్దినాన జుట్టుకి వేసుకునే రంగు – బ్రష్ మొదలగు సామాను మంగలపొదిలో ఓ ప్లాస్టిక్ బేగ్‌లో వేసుకొని తెచ్చాడు సీతారామయ్య ఇంటికి.

ప్లాస్టిక్ సంచులు వాడకూడదు అని తెలిసి కూడా షాపువాడు ఎందుకు ఆ క్యారీ బ్యాగ్‌లో యిచ్చాడు అని బాధపడ్డాడు. భగవంతుడు సృష్టించిన మనిషి మట్టిలో కలిసి పోతున్నాడు కాని మనిషి సృష్టించిన ప్లాస్టిక్ మాత్రం మట్టిలో కలవడం లేదు. వాతావరణాన్ని కాలుష్యం చేస్తోంది అని తెగ బాధపడి పోయాడు. దీనికి ఏదో మార్గం కనిపెట్టాలని మదనపడ్డాడు.

'నేను వేసుకునేటప్పుడు మీకున్న నాలుగు వెంట్రుకలకి రంగు వేసిపెడతా' అని మొత్తుకున్నా వినని పెద్దమనిషి తనంతట తానే ఆ సామాను తెచ్చాడంటే ఇందులో ఏదో విశేషముందని సరస్వతమ్మ తరచి తరచి అడిగినా తలవంచుకున్నాడే తప్ప అసలు కారణం చెప్పలేదు సీతారామయ్య. అసలు దీని స్థల పురాణం ఏమిటా అని ఆరా తీసింది అపోజిషన్ వాళ్ళలా. ఫ్లాట్స్‌లో వున్న పిల్లా పీచూ, ముసలి ముతక, పెద్దా చిన్నా అంతా తాతగారు తాతగారు అని సీతారామయ్యని పిలుస్తున్నారని ఇది ఆయనకు నచ్చలేదని పై పై కారణం మాత్రమే తెలుసుకుంది... ఆ పిలుపు వెనక ఒక విషాద సంఘటన వుందని ఆయనకి వాళ్ళ అమ్మకి మాత్రమే తెలుసు.

మర్నాడు ఇంట్లో తెల్లతువ్వాలకి నల్ల మరకలవడం చూసి తెల్లమొహం వేసింది సరస్వతమ్మ. భర్తను చూసి షాక్ అయింది. బూర్లుమూకుడు నెత్తిమీద తిరగేసి పెట్టినట్టుంది సీతారామయ్య బుర్ర నల్లగా.

నవ్వాపుకుంటూ "జుట్టుకి రంగు నేను వేస్తానంటె వినరు. మీకా అనుభవం లేదు. చూడండి.తువ్వాల్ని క్రింద ఫ్లోరింగుని పాడు చేసారు" అని సున్నితంగా సణుక్కుంది.

ఇదేం బ్రహ్మవిద్యా తెలియక పోవడానికి నాలుగు సార్లు క్రిందా మీదా పడితే అదే వస్తుంది అన్నట్టు మొహం పెట్టి తల చెడిన సీతారామయ్య ఫ్లాట్స్‌కి దూరంగా వున్న మగాళ్ళ బ్యూటీ పార్లర్‌కి బయలుదేరాడు స్కూటర్‌మీద.

దూరంనుంచి వస్తున్న స్కూటర్ని చూసి ట్రాఫిక్ ఇనస్పెక్టర్ "ఒరేయ్ హెల్‌మెట్ లేని కేసులా వుంది" ఆపుచెయ్యి అని కానిస్టేబుల్‌ని కంగారు పెట్టాడు.

చూపు సరిగ్గా ఆనని ఆ ముసలి కానిస్టేబుల్ "నల్ల హెల్‌మెట్ పెట్టాడు సార్" అంటూ రిసీట్‌బుక్ మడిచి జేబులో పెట్టుకున్నాడు.

స్కూటర్ దగ్గరికి వచ్చాక గమనించాడు. అది నల్ల హెల్‌మెట్ కాదు నెత్తిన పూసిన నల్లరంగని... వెంటనే ఎలర్ట్ అయి 'అమ్మ నా కొడకా నాకే బురిడీ కొడతావా' అనుకుంటూ తన లాఠీని గిరగిర తిప్పుతూ స్కూటర్ నడుపుతున్న సీతా రామయ్య మీదకి సూటిగా విసిరాడు. అంతే స్కూటర్ మీద లంబకోణంలా కూర్చున్న ఆయన శరీరం నేలమీద సమాంతరరేఖలా పడి పోయింది లాఠీ తగిలి.

ముసలాడు పోయాడో ఏమో జనం పోగవ్వక ముందే యెనక్కి పరిగెత్తుకెళ్ళు యిక్కడ వుండకు.... అక్కడ నుంచి యాక్సిడెంటు చూసి రక్షించడానికి వచ్చినవాడిలా పరిగెత్తుకుంటూ రా ! ఈ లోపుల నేను ఎదురుగుండా వున్న కాకా హోటల్ కాడా కాఫీ తాగుతూ ఏమి ఎరగనట్టు వుంటా... ఊ క్విక్ పరిగెత్తు" అంటూ ఆర్డరు వేసాడు ట్రాఫిక్ యినస్పెక్టర్. ఎప్పుడో రిక్రూట్‌మెంట్ టైమ్‌లో పరిగెత్తడం గుర్తు తెచ్చుకొని పరిగెత్తబోతూంటె కానిస్టేబుల్‌ని ఆపి

"ఎవడైనా నేరం చేస్తే ఆధారాలకోసం ఆరా తీస్తాం. అదే మనం నేరం చేస్తే సాక్ష్యానికి పనికొచ్చే ఒక్క వస్తువు వదలకూడదు తెలిసిందా? లారీ ఎవడు పట్టి కెడతాడ్రా నీబాబా?''అంటూ సూర్యరాయాంధ్ర నిఘంటువులో కూడా దొరకని కొత్తపదాలతో బూతులు తిట్టాడు ఎస్.ఐ.

సరస్వతమ్మ చేసిన పూజల వల్ల ఆయనకి పెద్ద దెబ్బలేం తగలలేదు. కాని పరామర్శించడానికి వచ్చిన వారి మాటల వల్లే బాధ కల్గింది.

"దెబ్బ ఎక్కడ తగిలిందండి?"

"మోకాలి చిప్పమీద"

"అబ్బే నేను అడిగేది ఏ ప్రాంతాల్లో పడ్డారు అని॥

"ఓహో అదా ! కుక్కడపల్లి సెంటర్‌కి కొంచెం అవతల"

మరో శ్రేయోభిలాషి పలకరింపు.

"దెబ్బ ఎక్కడతగిలింది సీతారామయ్య గారు?"

పాత సమాధానం గుర్తొచ్చి

"కుక్కుట్‌పల్లిసెంటర్‌కి కొంచెం అవతల"

"అబ్బే నేను అడిగేది మీ బాడీలో ఎక్కడ అని"

"మోకాలి చిప్పమీద" దెబ్బ బాధ కంటే పలకరింపుల బాధే ఎక్కువఅయింది ఆయనకు.

"బెడ్‌రెస్ట్ తీసుకోండి తాతగారు తగ్గిపోతుంది" ఎదురుఫ్లాట్‌లో మనవల్ని ఎత్తుకుని పుండరీకాక్షయ్య పలకరింపు.

"తాతాజీ ! ఊపర్ అల్లాహై.! సబ్‌కో దేఖేంగె" వాచ్‌మెన్ సత్తార్ సముదాయింపు.

"మంచిగ పాలు తాగి పండుకో తాత! కావాలంటే పసరు కట్టు వేయిస్తా" పాలుపోసే యాదగిరి ఓదార్పు.

ఫస్ట్‌ఫ్లోరులో వున్న మంగయ్య మనవరాలు కూడా పలకరించడానికి వచ్చింది. ఐదోక్లాసు చదువుతోంది. గడుసు పిండం.

"తాతగారు బాగా రెస్ట్ తీసుకోండి. ఐస్‌క్రీమ్ తినకండి ముక్కులోంచి గోదావరి వస్తుందని మా అమ్మ చెప్పింది.నాకంటె ఆయన చాలాపెద్ద, చిన్న దెబ్బ అయినా ఎలా తట్టుకుంటారో అన్నాడు మా డాడీ... మా డాడీ మీకంటె పొడుగు...మరి మీరెలా పెద్ద. బైదిబై తాతగారు మీరు ఎప్పుడు పుట్టారు.

"15-5-1944" నీరసంగా సమాధానం చెప్పాడు సీతారామయ్య. "ఎవర్ని ఎప్పుడు, ఎలా తీసికెడతాడో ఆ నారాయణ మూర్తి" రోజూ వాళ్ళ బామ్మ అనేమాట అనేసి వెళ్ళిపోయింది అర్థం తెలియకపోయినా.

ఆలోచనలో పడ్డాడు సీతారామయ్య.. పక్కమీదనుంచి లేచాక ఏం చెయ్యాలో దృఢంగా నిర్ణయించుకున్నాడు. రోజూ న్యూస్‌పేపరు చదువుతూ పెన్ను తీసుకొని ఆ పేపరుమీద ఏదో రాస్తూ లెక్కలు వేసుకుంటున్నాడు. ఎవరైనా అటుగా వస్తున్న అలికిడి అయితే పేపరు దాచేస్తున్నాడు.

థర్డ్ ఫ్లోర్‌లో వుంటున్న తాయారమ్మ కూతురు బియస్సీ థర్డ్ యియర్ చదువుతోంది... ఫ్రెండ్స్‌తో వచ్చి "విష్‌యూ స్పీడీ రికవరీ తాతగారు" అంటూ వెడుతూ వెడుతూ "తాతగారు పంచె లాల్చీ బదులు ఫాంటు,టీషర్ట్ వేస్తే యంగ్‌గా వుంటారు కదే" అంటూ వెళ్ళిపోయింది. ఆమాట కాస్తా సీతారామయ్య చెవిని పడింది... ఆలోచించడం మొదలు పెట్టాడు.... కలలో కాస్ట్యూమ్ కనబడింది... ఊహిస్తేనే ఉషారొచ్చింది ఆయనకు.

గొంగళిపురుగు గూడు బద్దలు కొట్టుకొని సీతాకోకచిలుక చిలుకలు బయటకు వచ్చినట్టు మంచం మీద నుంచి లేచాక సీతారామయ్య రూపమే మారిపోయింది.

టీషర్ట్‌ని ఫాంటులో బంధించాడు... కళ్ళజోడుని ఫాంటుజేబులోకి బదలాయించాడు.... నడకలో నాజూకుతనం తెచ్చిపెట్టుకున్నాడు. రోడ్డుమీద గోతులు ఆయన బుర్రలో ఆలోచనల్లా అస్తవ్యస్తంగా వున్నాయి. కళ్ళజోడు పెట్టుకోకపోవడం వల్ల రోడ్డు మయసభలా తయారయ్యింది ఆయన దృష్టిలో గొయ్యి వుందని భ్రమపడి ఆచితూచి అడుగేసి పడబోయాడు.

"తాతగారు అక్టోబరు రెండున కూడా మందు సంపాదించాడ్రోయ్.... సీనియర్ సిటిజన్ కదా 'మందు' చూపు ముందే పని చేసింది" అనుకుంటూ వెళ్ళిపోయారు ఇద్దరు మందురాయుళ్ళు... అప్పుడర్థమయింది. తన పొరపాటు. వెంటనే కళ్ళజోడు తీసి ఎక్కడ పెట్టాలో అక్కడ పెట్టుకున్నాడు. ఇంక కాలు జారకుండా జాగ్రత్తగా ఇంటిదారి పట్టాడు.... తన ముందర వెడుతున్న కాలేజీ అమ్మాయి

## హైకూ

### గరికపాటి మణీందర్

ప్రభాత పొత్తిళ్ళలో
పాలనవ్వుల పాపాయిలా
పొద్దుపొడుపు

నీలాకాశం
అప్పుడప్పుడు
మబ్బుమాసికల
చీర చుడుతుంది

ఉడు ఉవిధ
కడు అందంగా
ముస్తాబయింది
తారల మల్లెలతో

చీకటి సరస్సులో
వికసించిన
తెల్లదామర
చంద్రుడు

ఆకాశం
జిలుగుపూలు రువ్వింది.
ఉల్కాపాతం.

పొన్నాయి పువ్వుతో
సన్నాయి పాడుతుంది
గండు తుమ్మెద.

సడన్‌గా వెనక్కి తిరిగి "బుద్ధి లేదా ? వయస్సు రాగానే సరికాదు. టీషర్ట్ వేస్తే టీనేజి వచ్చేస్తుందా? వయస్సుకి తగ్గట్టు ప్రవర్తించండి తాతగారు" అంటూ ఇంగ్లీషులో తిట్టుకుంటూ వెళ్ళిపోయింది. తన్ని ఎందుకు తిట్టిందో అర్థం కాలేదు. తిట్టిన సంగతి తెలుసున్న వాళ్ళుకి ఎవరికైనా తెలిసిందేమోనని వెనక్కి తిరిగాడు... విజిల్ వేసి ఏమి ఎరగనట్టు ఆకాశం కేసి చూస్తూ మేఘమదనం చేసి ఎలా చెయ్యాలా అని మదనపడిపోతున్నాడు ఓ మన్మథరావు. అప్పుడు అర్థమయింది ఆయనకు అమ్మాయి ఎందుకు అరిచిందో. అక్కడే విప్పి పారేద్దామనుకున్నాడు టీషర్ట్‌ని, ఫాంటుని కాని అది రోడ్డు అన్న సంగతి గుర్తొచ్చి ఎక్కడ పిచ్చాసిపత్రిలో పడేస్తా రేమోనని ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.

సీతారామయ్య ఇంట్లో లేనప్పుడు న్యూస్ పేపర్లలో ఏం రాశాడో అని, అవి ఎక్కడ దాచాడో అని వెతకడం మొదలెట్టింది సరస్వతమ్మ. కొన్ని పేపర్లు దిండు గలేబుల్లో కొన్ని బాత్‌రూమ్‌లో గీజర్‌పైన, మరికొన్ని మరీ దారుణం మడి ఆవకాయజాడీపైన మొహం చెల్లక దాక్కున్నాయి. పేపర్లు తిరిగేసింది... శ్రద్ధాంజలి, దశకర్మ, వైకుంఠ సమారాధన అన్న హెడ్డింగ్స్ క్రింద ఫోటోల్లో పోయిన వాళ్ళ పుట్టిన తేదీ క్రింద,15-5-1944 అని రెడ్ యింక్ పెన్నుతో వేసి, తీసివేతలు, కూడికలు వేసి +2 ఏళ్ళు (-)5 ఏళ్ళు అని రాసి వున్నాయి. అంటె పోయినవాడు తనకంటె +2 ఏళ్ళ పెద్ద (-)5 ఏళ్ళు చిన్న అని సీతారామయ్య లెక్కేసుకున్నాడన్న మాట తను పోవడానికి యింకా యెన్ని సంవత్సరాలు వున్నాయని ఆలోచిస్తున్నాడన్న మాట. అంతరార్థం అర్థమయ్యే సరికి అయోమయంలో పడిపోయింది సరస్వతమ్మ. తనకి యింకా వయస్సు మీరలేదు అని అనిపించుకోవాలని ఎందుకు తనభర్త తంటాలు పడుతున్నాడో అప్పుడర్థమయి బేర్మంది ఆవిడ.

యధావిధిగా "నీవే తప్ప హెతప్పదం బెరుగ..." అంటూ అత్తగార్ని ఆశ్రయించింది సరస్వతమ్మ.

"ఎన్నో కాన్పులు పోయాక లేకలేక ఇంక మాకు పిల్లలు లేరు అనుకుంటున్న సమయంలో పుట్టాడు వీడు.... అందుకే పెంటయ్య, పుల్లాకు, ఎంగిలాకు, అప్పిగాడు ఇలాంటి పేర్లతో పిలవా లనుకున్నాం. మా మావగారు అదే వీడి తాతగారు ససేమిరా అంటూ మా మూఢ నమ్మకాల్ని ఖండించారు. వీడు నా బిడ్డ నేను ఆదర్శంగా పెంచుతా అంటూ తన భావాల్ని నూరిపోసారు..ఇరవై నాలుగ్గంటలూ కుక్కపిల్లలా తనకూడా తిప్పుకునేవారు. వూళ్ళో అందరు తాతబ్బాయి "తాతబ్బాయి" అని పిలిచేవారు మా అబ్బాయిని. స్కూల్లో వేసే టైములో మాత్రం వాళ్ళ తాతగారి పేరు సీతారామయ్య అని రాసాం... ఈ విషయం తెలిసిన స్కూల్లో కొంటె పిల్లలు వీడ్ని ''తాతగారు, తాతగారు'' అంటూ వేళాకోళంగా పిల్చేవారు.... తనకి స్నేహితుడు గురువు అయిన తాతగారు కాలధర్మం చేయడంతో వంటరివాడయ్యాడు....తాతగారని ఎవరైనా పిలిస్తే కళ్ళమ్మట నీళ్ళు పెట్టుకునే వాడు... వీడు ఏడ్చిన కొద్దీ 'తాతగారు' అని పిలిచి ఏడిపించేవారు. ఈ విషయం ఎవ్వరితో చర్చించేవాడు కాదు...తనలో తానే బాధపడే వాడు.... అందుకని నువ్వు ఏం చేస్తావంటే కోడలిచెవిలో గాయత్రీ మంత్రంలా ఏదో ఉపదేశించింది అత్తగారు.

సూర్యుడు హుషారుగా ఓ పథకం ప్రకారం ఉదయించాడు మర్నాడు....

"మనం ఈ వేళ మీ మేనల్లుడి ఇంటి గృహప్రవేశానికి వెడుతున్నాం'' అంటూ దగ్గరుండి తయారుచేసింది సీతారామయ్యని వాళ్ళ ఆవిడ.

ఫంక్షన్‌లో అందరూ ఆయన్ని పలకరించారు "చాలా మార్పొచ్చిందండి మీలో అన్నారు... మీరు చాలా యంగ్‌గా కనబడుతున్నారు ఆంటీకంటె" అంటూ ప్రశంసించారు.

"మావయ్యా ఏంటి ఇంత స్మార్ట్‌గా తయారయ్యావు యవ్వన గుళికలు ఏమన్నా తింటున్నావా?" అంటూ అభినందించాడు సీతారామయ్య మేనల్లుడు....

ఆయన మనసులో చిన్న పులకింత కాని పైకి కనబడనియ్యలేదు.... కాని ఈ విషయం కనిపెట్టింది సరస్వతమ్మ.

భర్తని అందరూ అలా మెచ్చుకోవాలి తను తలకి రంగేసుకోలేదు. లూజు జాకెట్టు - కాటన్‌చీరతో సింపుల్‌గా తయారయ్యింది అన్న విషయం ఆయనకి తెలిస్తేగా....

మరోరోజు గుడికి తీసికెళ్ళిందిభర్తని... "సీతారామయ్యగారు మీలో చాలా చురుకుదనం వచ్చింది. గబగబా అన్ని మెట్లు ఎక్కేసారు.... రోజు రోజుకి కుర్రాళ్ళు అయిపోతున్నారు" అంటూ పూజారిగారు ఒకటే పొగడ్త.... మోకాళ్ళు నెప్పులంటూ మెట్టు మెట్టుకి ఆయాసం తీర్చుకుంటూ వచ్చి పూజారిగార్కి, దేవుడికి దండం పెట్టి "అనుకున్న దక్షిణ" పూజారికి సమర్పించుకుంది సరస్వతమ్మ లోవలలోవల చిన్న ఆనందవుతెర సీతారామయ్యలో గమనిస్తూ.....

"గుడ్‌మార్నింగ్ అంకుల్" సత్తార్ పలకరింపు మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది ఆయనకు. లిఫ్ట్ దగ్గర ఎదురైన ఐదోఫ్లోర్‌లో వుండే కాలేజీ అమ్మాయి "యూ ఆర్ లుకింగ్ స్మార్ట్ అంకుల్" అనే సరికి అమితానందం పడ్డాడు...

ఫ్లాట్స్ వాళ్ళకి ఫోను చేసింది... అందరూ వచ్చి 'హాపీ బర్త్‌డే అంకుల్' అనేసరికి నిజ నిర్ధారణ జరిగింది గతం మర్చిపోయి ఆనందంగా నవ్వుకున్నాడు సీతారామయ్య.

'మొత్తానికి మనప్లాన్ ఫలించిందమ్మ.. తెలివైనదానివే వాడ్ని మామూలు మనిషిని చెయ్యడానికి ఎంత కష్టపడ్డావో పై నున్న భగవంతుడికి తెలుసు క్రిందున్న నాకు తెలుసు... నీ కడుపున ఓ కాయ కాసుంటె" అన్న అత్తగారి మాటలకి

"కడుపున కాయ కాస్తే కంతి అని ఆపరేషన్ చేస్తారు. మీ అబ్బాయితో పడుతున్న అవస్థలు చాలు. వేరే పిల్లలెందుకు ఈ వయస్సులో" అంది కోడలు.

"నన్ను క్షమించు సరస్వతీ. నిన్ను చాలా ఇబ్బంది పెట్టా యిన్నేళ్ళు... ఇంక ఇక్కడ్నించి నేను''... అంటూ కళ్ళమ్మట నీళ్ళెట్టుకున్న సీతారామయ్య అంకుల్‌ని అమ్మలా అక్కున చేర్చుకుంది సరస్వతమ్మ.